

మూసేసిన దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి

హైదరాబాద్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : దుర్గం చెరువుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని మూడు రోజుల పాటు మూసివేశారు. కేబుల్ బ్రిడ్జి నిర్వహణ మ్యానువల్ ప్రకారం కాలనుగుణంగా ఇంజినీర్లతో తనిఖీ చేయాల్సి ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. భారీ వాహనాలు, ప్రత్యేక పరికరాలు,యంత్రాలు కేబుల్ బ్రిడ్జిపై ఉంచాల్సి వస్తుందని, ఆ సమయంలో సాధారణ వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. అందుకే శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు కేబుల్ బ్రిడ్జిని మూసివేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ మూడు రోజుల పాటు వాహనదారులు, పాదాచారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని సూచించారు. ఈ మేరకు ట్రాఫిక్‌ను వివిధ మార్గాల్లో మళ్లించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రోడ్ నెం.45 నుంచి కేబుల్ బ్రిడ్జి మీదుగా గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనాలను రెండు మార్గాల్లో మళ్లిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ నుంచి ఐకియా వైపు వెళ్లే వాహనదారులు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మీదుగా వెళ్లాలని సూచించారు. అలాగే ఐకియా నుంచి జూబ్లీహిల్స్ వచ్చే వాహనాలు ఇన్ ఆర్బిట్‌మాల్, దుర్గం చెరువు, మాదాపూర్ నుంచి డైవర్షన్ తీసుకోవాలని పోలీసులు కోరారు.



హైదరాబాద్ వార్త

నేడు నగరానికి రానున్న మోడీ

ప్రపంచస్థాయిలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి

ప్రధాన మంత్రి నరేంద్రమోది చేతుల

మీదుగా స్టేషన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాష్ట్రానికి ప్రధాని వరాలు

కురిపిస్తారని ప్రజల ఎదురు చూపులు

తార్నాక, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోదీ శనివారం నగరానికి రానున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మరో వైపు శుక్రవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ భహిరంగ సభ ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పర్యటనలో భాగంగా ముందుగా సికింద్రాబాద్‌కు మోది చేరుకోనున్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మోది సభా ప్రాంగణానికి చేరుకోనున్నారు. అక్కడే ప్రధాని దాదాపు గంటన్నర సేపు ఉండనున్నారు. రాష్ట్రానికి ప్రధాని వరాలు కురిపించనున్నారని ప్రజలు ఎదిరి చూస్తున్నారు. పునరాభివృద్ధి పథకంలో భాగంగా రూ. 715 కోట్ల వ్యయంతో స్టేషన్‌ను ఎయిర్‌పోర్టు తరహాలో అభివృద్ధి చేయనున్నారు. ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ మోడల్‌లో పునరాభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలను సిద్ధం చేశారు. ఈ అభివృద్ధి పనులు 2025 అక్టోబర్‌లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి రానుంది. సౌత్ సెంట్రల్ రైల్వేకు కేంద్ర బిందువుగా ఉన్న సికింద్రాబాద్ స్టేషన్ నుంచి 121 రైళ్ల రాకపోకలు సాగిస్తుండగా రోజుకు 1.40 లక్షల మంది ప్రయాణిస్తుంటారు.

ప్రధాని మోది రాకకు సికింద్రాబాద్ స్టేషన్ ముస్తాబు..

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రదాని నరేంద్రమోడీ రాకను పురస్కరించుకొని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అధికారులు ముస్తాబు చేశారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వందేభారత్ రైలును ప్రారంభించడతో పాటు సికింద్రాబాద్ జంటనగరాల సబర్బన్ విభాగాల్లో నూతనంగా ఎంఎంటీఎస్ రెండో దశ సర్వేసుల ప్రారంభం, అదేవిదంగా సికింద్రాబాద్ ముహబూబ్‌నగర్ ప్రాజెక్టు డబ్లింగ్, విద్యుదీకరణ పనులకు, సికింద్రాబాద్ స్టేషన్ అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే బోయిగూడ వైపు ఉన్న నెం.9,10 ప్లాట్ ఫాంలను శుభ్రం చేస్తున్నారు. మరో వైపు భారీగా పోలీసు బలగాలు ఇప్పటికే స్టేషన్‌కు చేరుకొని అన్ని విధాలుగా తనిఖీలు చేస్తున్నారు.

తోరణాలు, ప్లెక్సీలతో స్వాగత ఏర్పాట్లు

- **బేగంపేట నుంచి పరేడ్ గ్రౌండ్ వరకు ప్లెక్సీల ఏర్పాటు**
- **బేగంపేట విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం పలికేందుకు బిజెపి శ్రేణుల ఏర్పాట్లు**

బేగంపేట ఏప్రిల్ 7, ప్రభాతవార్త : ప్రధాని నరేంద్ర మోదీ శనివారం హైదరాబాద్ రానున్నారు. ప్రధాని ముందుగా బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడ సికింద్రాబాద్ తిరుపతిల మధ్య వేగంగా ప్రయాణించే వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు తెలియజేసారు. మోనప్పజంక్షన్, తివోలి జంక్షన్, సెయింట్ జాన్ రోటరీ సంగీత్ క్రాస్‌రోడ్డు, చిలకలగూడ జంక్షన్, ఎంజీ రోడ్డు, ఆర్‌పీ రోడ్డు, ఎస్పీరోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పోలీసులు తెలిపారు. టివోలి క్రాస్ రోడ్ నుంచి ప్లాజా క్రాస్ రోడ్‌ల మధ్య ఉన్న రోడ్డును మూసివేయనున్నట్లు తెలిపారు.

బేగంపేట విమానాశ్రయం..పరేడ్ గ్రౌండ్ వద్ద భారీ భద్రత

ప్రధాని మోదీ నేడు హైదరాబాద్ రాక సందర్భంగా బేగంపేట విమానాశ్రయం నుంచి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వద్ద భారీ బద్రతను ఏర్పాటు చేసారు. ఇప్పటికే ప్రధాని బద్రతా సిబ్బంది సికింద్రాబాద్ విమానాశ్రయంతో పాటు పరేడ్ గ్రౌండ్ ను తమ ఆధీనంలోకి తీసుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఎస్పీజీ, ఐబీ లతో పాటు లాఅండ్ ఆర్డర్, ఆర్పీఎఫ్, సీఆర్‌పీఎఫ్‌లతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్సీ, టాస్క్‌ఫోర్స్ బృందాలు బద్రతా చర్యల్లో భాగమై ఉన్నారు. ఇప్పటికే పలు మార్లు డాగ్‌స్క్వాడ్, బాంబ్‌స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు రూఫ్‌టాప్ బద్రతను కూడా పోలీసులు ఏర్పాటు చేసారు. అడుగడుగునా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయడం తో బేగంపేట విమానాశయం పరేడ్ గ్రౌండ్‌లు పటిష్టమైన బద్రతా వలయంలో ఉన్నాయి.

బేగంపేట నుంచి పరేడ్ గ్రౌండ్ వరకు ప్లెక్సీల ఏర్పాటు.. ప్రధాని మోదీ రాక సందర్భంగా బేగంపేట విమానాశ్రయ ప్రాంగణం మొత్తం స్వాగత బ్యానర్లు, ప్లెక్సీలతో నిండిపోయింది. భాజపా నాయకులు పెద్ద ఎత్తున ప్లెక్సీలను ఏర్పాటు చేయడంతో బేగం పేట పరేడ్ గ్రౌండ్ మార్గం కాషాయమయంగా మారింది. ప్రధాని రాకకు ముందు నుంచే భాజపా నేతలు ప్లెక్సీలను ఏర్పాటు చేసి మోదీకి స్వాగతం పలుకుతున్నారు. గతంలో మోదీ బేగంపేట విమానాశ్రయానికి వచ్చిన సమయంలో విమానాశ్రయ ప్రాంగణం నుంచి భాజపా శ్రేణులు, ప్రజలకు సందేశమిచ్చారు.

ప్రధాని మోదీ సభకు తరలి రావాలంటూ మైకులు ఏర్పాటు చేసిన వాహనాలతో బస్తీల్లో ప్రచారం

భారత ప్రధాని నరేంద్రమోదీ సభ పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న నేపథ్యంలో కంటోన్మెంట్ వార్డు3 భాజపా నాయకులు బీఎన్‌శ్రీనివాస్ ఆధ్వర్యంలో జీపుకు మైకు బ్యానర్లను ఏర్పాటు చేసి కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోదీ పాల్గొననున్న సభకు పెద్ద ఎత్తున భాజపా శ్రేణులు తరలి వచ్చి సభను విజయ వంతం చేయాలంటూ ప్రచారం చేసారు. మరి కొందరు నేతలు వాట్సప్ గ్రూపులలో వాయిస్ మెసేజ్ ద్వారా సభను విజయ వంతం చేయాలంటూ విజ్ఞప్తి చేసారు. పరేడ్‌గ్రౌండ్ సభను విజయవంతం చేసేందుకు భాజపా శ్రేణులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

ఫోన్లకే అతుక్కుపోతున్నారు

ఆన్‌లైన్ గేమ్స్ ప్రమాదకరం ❒ మితిమీరితే.. మతి పోతుంది

- **నిత్యం ఈగేమ్స్‌లో మునిగితేలుతున్న యువత**
- **ఆరోగ్య సమస్యలు తప్పవంటున్న డాక్టర్లు**
- **మెడ, వెన్ను నొప్పులతో తీవ్ర ఇబ్బందులు**
- **తాజాగా ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై యువకుడు మృతి**

హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : వ్యాయామాలు చాలా మంచిది. క్రీడలతో చక్కటి ఆరోగ్యం సిద్ధిస్తుంది అని చాలా మంది చెబుతారు. ఆరు బయట ఆడుకుంటున్నప్పుడు తమకు పలానా చోట గాయమైందని అయినా సరే తనకు ఇప్పటికీ ఆటలు ఆడటం ఇష్టమని చెబుతుండడం సర్వ సాధారణంగా చూస్తుంటాం. ఇప్పటి నవతరం కూడా ఆటలు ఆడుతుంది. కానీ మునపటిలా కాదు. ఏకంగా 5-12 గంటలు రాత్రనకా, పగలనకా కష్టపడి పోతుంటారు. అంతేనా.. ఇందులోను గాయాల బారిన పడతారు. కాకపోతే కాస్త విభిన్నంగా మెడ పట్టేయడం, చేతుల నొప్పులు, వేళ్ళు బిరుసుగా మారడం, కాళ్ళ నొప్పులు, వెన్నునొప్పి, ఇవి చాలదన్నట్లు కళ్ల సమస్యలు, ఊబకాయం లాంటివి అదనం. అదేంటి ఆటలాడితే ఇన్ని సమస్యలా అని అంటే మరి వీరు ఆడేది ఈ-గేమింగ్ అనే సమాధానం వస్తుంది. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు కోట్లాది గేమ్స్ అందుబాటులో ఉన్నట్లే. కరోనా మహమ్మారి తరువాత గేమింగ్ కంటెంట్ గణనీయంగా వృద్ధి చెందడమే కాదు గేమర్లు కూడా అంతే సంఖ్యలో వృద్ధి చెందుతున్నారు. ఈ గేమింగ్‌తో ఇప్పుడు గాయాల బారినపడిన వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోందని అంటున్నారు. వైద్యులు జనరల్ ఫిజీషియన్ల దగ్గర తమ సమస్యలను విన్నవించి చికిత్స పొందుతున్న వారు మాత్రమే కాదు ఆర్థోపెడిషియన్‌లు, హెడ్ అండ్ నెక్, స్పైన్ స్పెషలిస్ట్‌ల దగ్గర కూడా కన్సల్టేషన్స్ పెరుగుతున్నాయి.

ఫోన్లకు అతుక్కుపోతున్న యువత.. గత సంవత్సర కాలంగా మల్టీ ప్లేయర్ గేమింగ్‌కు మక్కువ పెరగడంతో పాటుగా గేమర్స్ ఒకరితో ఒకరు పోటీ పడటం కూడా పెరిగింది. ఇవి చాలదన్నట్లు అత్యధిక సంఖ్యలో కాలేజీలు, పాఠశాలల విద్యార్థులు ఈ-స్పోర్ట్స్‌లో పోటీలు ఆడుతున్నారు. అదీగాక ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ గేమింగ్ టోర్నమెంట్‌లూ భారీ స్థాయిలోనే జరుగుతున్నాయి. దీనితో సిస్టమ్స్‌కు అంటి పెట్టుకు పోతున్న నవతరం వ్యాధుల బారిన పడుతోంది. గతంలో క్రీడా గాయాలకు చికిత్స ఎలాగైతే అందించామో ఈ-గేమర్స్‌కు కూడా అటువంటి చికిత్సనే అందిస్తున్నామని వైద్యులు చెబుతున్నారు. తాను రోజుకు కనీసం నాలుగైదు గంటలు గేమ్స్ ఆడుతుంటానని గతంలో పబ్‌జీ, ఇప్పుడు ఫౌజీ, ఏదైనా సరే ఇంట్రెస్టింగ్‌గా ఉంటే చాలు అని అన్నాడు ఓ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి వంశీ, అన్నట్లు ఇతను గతంలో పబ్‌జీ నిర్వహించిన గేమింగ్ పోటీలనూ పాల్గొన్నాడు.

పురుషులతో ధీటుగా మహిళలు

మామూలుగా యువతరంతోపాటుగా చిన్నారులకు గాడ్జెట్స్ అంటే మక్కువ. కాస్త ఖాళీ దొరికితే గేమ్స్ ఆడేందుకు కుస్తీలు పడుతుంటారు. అలాంటి వారికి లాక్‌డౌన్ ఆనందాన్నే తీసుకువచ్చింది. అలాగే విద్య కూడా ఆన్‌లైన్‌కు చేరడంతో క్లాస్‌ల సంగతి ఎలాగున్నా యూట్యూబ్‌లో గేమింగ్ వీడియోలు చూస్తూ గడిపేశారు. మగవారితో పోటీగా మహిళలు కూడా అదేరీతిలో సమయం వెచ్చిస్తున్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. క్యాజువల్ గేమ్స్‌తో మానసికోల్లాసం, వినోదం లభిస్తుందంటున్న మహిళలు క్రీడాపోటీల్లో కూడా పాల్గొనడానికి అంతే ఉత్సాహం చూపుతున్నారని కూడా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఉత్సాహమే 2022లో 5.6 మిలియన్ మొబైల్ గేమ్ అప్లికేషన్స్ భారతదేశంలో డౌన్‌లోన్ అయితే గత ఏడాది కాలంలో దానికి రెట్టింపు అప్లికేషన్స్ డౌన్‌లోడ్ అయ్యాయని టెక్నాలజీ సంస్థలు పేర్కొంటున్నాయి.

ఆన్‌లైన్ గేమ్‌కు బానిపై యువకుడు సూసైడ్.. ఆన్‌లైన్‌గేమ్స్‌కు బానిసై యువకుడు సూసైడ్ చేసుకున్న సంఘటన గురువారం హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. కడపజిల్లా పొద్దుటూరుకు చెందిన వరద శివ (31) నగరానికి వచ్చి ఈసిఐఎల్‌లోని డిఈఏ కాలనీలో ఉంటూ ఎన్ఎఫ్‌సీలో జాబ్ చేస్తున్నాడు. కొన్నేండ్ల క్రిందట అతడికి గద్వాల జిల్లాకు చెందిన మహంకాళి ప్రభాతతో పెళ్లైంది. వీరికి ఏడాదిన్నర బాబు వేదాంశ్ ఉన్నాడు. శివ ఆన్‌లైన్‌గేమ్స్‌కు బానిసై బెట్టింగులు పెట్టి అప్పులపాలయ్యాడు. ప్రభాత పేరెంట్స్ అప్పులను తీర్చి ఆన్‌లైన్ గేమ్స్ మానుకోవాలని శివకు చెప్పారు. అయినప్పటికీ శివ మళ్ళీ ఆన్‌లైన్ గేమ్స్‌కు ఆడటం మొదలు పెట్టాడు. ప్రభాత కొన్నిరోజులుగా పంటినొప్పితో బాధపడుతుండటంతో ఈనెల 4న ఆమెతోపాటు బాబు వేదాంశనను గద్వాల్‌లోని పుట్టింటి దగ్గర వదిలిపెట్టిన శివ రాత్రి డిఈఏ కాలనీలోని ఇంటికి వచ్చాడు. మంగళవారం రాత్రి బెడ్రూంలో ఫ్యాన్ ఉరేసుకున్నాడు. బుధవారం ఉదయం కాలనీ సెక్యూరిటీ గార్డు కమలయ్య వచ్చి ఎన్నిసార్లు డోర్ కొట్టినా రెస్పాండ్ రాలేదు. డోర్ పగులగొట్టిన కమలయ్య లోపలికి వెళ్ళి చూసేసరికి శివ ఉరేసుకుని కనిపించాడు. శివ భార్య ప్రభాతకు, కుటుంబ సభ్యులకు, పోలీసులకు కాలనీ వాసులు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరకున్న పోలీసులు సూసైడ్ నోట్‌ను గుర్తించి సీజ్ చేశారు. అందులో "సారీ వేదాంశ్.. నీకోసం ఏమీ చేయలేకపోతున్నా.. నాబ్రెయిన్ కంట్రోల్ చేయలేకపోతున్నా.. నాచావుకు నేనే కారణం.. సారీ టు ఆల్.. నా ముందు వేరే దారులు లేవు. అందుకే ఈనిర్ణయం తీసుకున్నా.. అని సూసైడ్ నోట్‌లో ఉందని పోలీసులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే.. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త: క్రీస్తు సిలువ మరణాన్ని గుర్తుచేస్తూ పలు చర్చిలల్లో శుభశుక్రవారం (గుడ్‌ఫ్రైడే)భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం ఖైరతాబాద్, సోమాజిగూడ, పంజాగుట్ట,లక్డీకాపూల్, సికింద్రాబాద్ ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. లక్డీకపూల్‌లోని లూథరన్ చర్చిలో పాస్టర్ జీ జే మోజెస్, ఖైరతాబాద్‌లోని లేమేన్స్ ఎవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్ఈఎఫ్) చర్చిలో బ్రదర్ అబ్రహాం, మారుతీనగర్‌లోని దమస్కస్ చర్చిలో రెవరెండ్ డా.పాల్ కరుణాకర్ క్రీస్తు సిలువ మరణంపై మాట్లాడారు. క్రీస్తు రోగులను బాగుచేయడం, అద్భుతాలు చేస్తుండటంతో ప్రజలు ఆయన్ను అనుకరిస్తూ ఉండటాన్ని భరించలేక పోయిన అనాటి శాస్త్రులు, పరిశయ్యులు క్రీస్తును చంపాలని తప్పుడు సాక్ష్యాలతో సిలువకు అప్పగించారని, యేసుక్రీస్తు సిలువమీద వేలాడుతూ తనను శిలువకు అప్పగించిన వారు తెలియక తప్పుచేశారని తండ్రి వేరేమీ చేయుచున్నారు వీరెవరుగారు గనుక వారిని క్షమించాలని తండ్రి అయిన దేవుడిని వేడుకున్నాడు. ఇలా సిలువపై ఆయన పలికిన ఏడు మాటలపై చర్చిలో విశ్వాసులకు బోధించారు. ఈసందర్భంగా క్రీస్తు సిలువను గుర్తుచేసే గీతాలను ఆలపించారు.

డా. ఎలనాగకు ఆచార్య చెన్నకేశవరెడ్డి పురస్కార ప్రదానం

డా. ఎలనాగకు చెన్నకేశవరెడ్డి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న నరసింహారెడ్డి, మృణాళిని, వేణుగోపాల్

రవీంద్రభారతి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో ఆచార్య జి.చెన్నకేశ వరెడ్డి పురస్కా రాన్ని సుప్రసిద్ధకవి, రచయిత, అనువాదకుడు డాక్టర్ ఎలనాగకు ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కాళోజీ తొలి పురస్కార గ్రహీత డా. అమ్మంగి వేణుగోపాల్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి విశిష్ట అతిథులు కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం సలహామండలి కన్వీనర్ ఆచార్య సి.మృణాళిని, పరిశోధకుడు, రచయిత ఆచార్య వెలుదండ నిత్యానందరావు, తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు డా. గంటా జలంధర్‌రెడ్డి తదితరులతో కలిసి ఆచార్య చెన్నకేశవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఎలనాగను ఘనంగా సత్కరించి పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగిస్తూ ఒక సాహిత్యకారుడ్ని ఎందుకు సత్కరిస్తున్నామో చెప్పడమే గొప్పపురస్కా రమని డా. ఎలనాగ గురించి విశదీకరించారు.

తెలంగాణ భాష, సంస్కృతిని కళ్లకు కట్టిన సినిమా బలగం : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

బలగం సినిమా బృందాన్ని సత్కరించిన దయాకర్‌రావు, దీపికారెడ్డి, ఝాన్సీ, మామిడిహరికృష్ణ తదితర అతిథులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలను కళ్లకుకట్టిన సినిమా బలగం అని, ప్రతీయింటా జరిగే స్టోరీనే కథాంశమని, ఈ సినిమా దేశంలోనే నంబర్ వన్ అవార్డు వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తనకి ఎంతోకాలంగా సినీరంగం, ప్రముఖ నటులతో దగ్గరి సంబంధానుబంధాలున్నాయని, బలగం సినిమా బృందంలోని ప్రతీఒక్కరినీ పేరుపేరునా అభినందించి శుభాశీస్సులు తెలుపుతూ అస్సలు బలగం సినిమా నిర్మాత తానేనని వివరించారు. తనకు నాటకాలంటే చాలా ఇష్టమని, నాటకాలు తనింటివద్దే అద్భుతంగా ప్రదర్శింపబడేవని, ప్రభుత్వం అన్ని కళారంగాలను ఇతోధికంగా ప్రోత్సహిస్తూ ఆదరిస్తుందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నిన్నటి నుండి రేపు శనివారం వరకు మూడురోజులపాటు తెలంగాణ సంగీత నాటక అకాడమీ సారధ్యంలో 'యవనిక-2023' శీర్షికన జరుగుతున్న నాటకోత్సవాల రెండవరోజు శుక్రవారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్, విశిష్ట అతిథులుగా తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, సినీ బుల్లితెర నటి ఝాన్సీ తదితరులు పాల్గొని బలగం సినిమా బృందం సినిమా గేయరచయిత కాసర్ల శ్యామ్, హీరోయిన్ కావ్య కళ్యాణ్‌రామ్, దర్శకుడు వేణు ఎల్దండి తదితరులను ఘనంగా సత్కరించారు. సభానంతరం జనపదం థియేటర్ రిపర్టరీ, హైదరాబాద్ వారి సమర్పణలో పరాయి నాటకం అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులైన అశేష ప్రజానీక హర్షధ్వానాల మధ్య శుభాభినందనలు, మన్ననలను పొందాయి.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
పాతబస్తీ కుడా స్టేడియంలో ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంఛార్జీ మాణిక్ రావు ఠాకూర్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రెశిడెంట్స్ మహ్మద్ అజహరుద్దీన్, అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రులు జానారెడ్డి, మహ్మద్ షబ్బీర్ అలీ

చార్మినార్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ పాతబస్తీ కులీకుతుబ్ షా స్టేడియంలో శుక్రవారం రాత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావు ఠాకూర్, ఎఐసిసి కార్యదర్శులు నదీం జావీద్, రోహిత్ చౌదరీ, ఎఐసిసి మైనార్టీ సెల్ చైర్మన్, ఎంపి, ఇమ్రాన్ ప్రతాప్‌గరాహి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రెశిడెంట్స్ మహ్మద్ అజహరుద్దీన్, అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రలు జానారెడ్డి, మహ్మద్ షబ్బీర్ అలీ, మాజీ ఎంపి వి.హనుమంతరావు, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ వలి ఉల్లా, టిపిసిసి కాదర్శి కె.కె.ప్రభాకర్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ని కలిసిన బీసీఐక్య వేదిక

టిటిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ని కలిసికార్వాన్ బీసీ ఐఖ్య వేధిక ప్రతినిధులు

మెహిదీపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను శుక్రవారం బీసీ ఐఖ్య వేధిక ప్రతినిధులు ఆయన నివాసంలో కలిసి గుడిమల్కాపూర్ డివిజన్‌లో నిర్వహించనున్న జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఐఖ్యవేధిక ఉపాధ్యాక్షులు అడికి మాల్లిఖార్జున్ మాట్లాడుతూ.. కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని శారదానగర్ కూడలిలో ఉన్న టువంటి జ్యోతిరావుపేల విగ్రహం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈనెల 11న జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరారు. ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో టిడిపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారి వెంకటేష్, బీసీ ఐఖ్య వేధిక జనరల్ సెక్రటరీ కె. అనీల్ కుమార్, జాయింట్ సెక్రటరీ నర్సింగ్‌రావు ప్రతినిధులు రాజేందర్, శివరాజ్ ముదిరాజ్‌లు ఉన్నారు.

భారతీయ జనతా పార్టీని ఇంటింటికి తీసుకుపోవాలి

బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్.ఎస్.మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ తీసుకుంటున్న ప్రజా ప్రయోజన విజయాలను వాడవాడలకు తీసుకుపోవడంద్వారా విజయానికి తోడ్పాటును అందించేందుకు దోహదపడుతుందని తెలంగాణ బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్.ఎస్.మల్లారెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ ఒబిసి మోర్చ అధ్యక్షులు ప్రవీణ్ ఆచార్య ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్, చెరుకుపల్లి కాలనీలలో వాడవాడకు ఒబిసి ఇంటింటికీ బిజెపి పిలుపుమేరకు బస్తీలలోని వంటింటికీ తిరిగి పార్టీ నిర్వహిసునతన్న వివిధ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా డాక్టర్.ఎస్.మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలో భారతీయ జనతాపార్టీ అన్ని పార్టీలకంటె ముందుంటుందన్నారు. అక్రమ కేసులతో భారతీయ జనతాపార్టీ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తే తగిన గుణపాఠం తప్పదని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లీకేజీలతో పాతాళానికి కూరుకుపోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌ని కక్షసాధింపుచర్యలలో భాగంగానే అక్రమ అరెస్టుకు పాల్పడి తప్పుచేసిందని ఆందోళన వ్యక్తంచేశారు. కుత్బుల్లాపూర్ డివిజన్ ఒబిసిమోర్చ అధ్యక్షులు ప్రవీణ్ ఆచార్య మాట్లాడుతూ రాబోయే ఏ ఎన్నికల్లోనైనా బిజెపి అత్యధిక మెజార్టీతో గెలిచి తీరేవిధంగా వాడవాడకు ఒబిసి ఇంటింటికీ బిజెపి అనేనినాదాన్ని తీసుకుపోతున్నామన్నారు. వాడవాడకు ఒబిసి ఇంటింటికీ బిజెపి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కాసుల రాజేశ్వరరావు, ఒబిసిమోర్చ నాయకులు విజయ్‌కుమార్, పత్తి రఘుపతి, శ్రీధర్‌వర్మ, మహేశ్, రాజ్‌కుమార్, భాను ప్రకాశ్, రాజేశ్, హరికృష్ణ, రామకృష్ణ, కుమార్, సుభాష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ డివిజన్‌లో వాడవాడకు ఒబిసి, ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిజెపి మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్. ఎస్.మల్లారెడ్డి, ప్రవీణ్ ఆచార్య, కాసుల రాజేశ్వరరావు

ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండండి : వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : ఇటీవల కాలంలో గుండె జబ్బులతో పలువురు అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని టిటిడి అడ్వైజర్ కమిటీ సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచించారు. ప్రస్తుతం ఆధునిక పోటీ ప్రపంచంలో ఉరుకులు పరుగులతో చాలా మంది ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అది ఏమాత్రం సరికాదని అరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పినట్లు ముందు మన ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య ఖర్చులు భారమవుతున్న ఈ కాలంలో పేదవారికి కూడా ఎంతో కొంత సహాయపడాలనే సంకల్పంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెల రోజుల పాటు కేబీకే మల్లిస్పెషాలిటీ హాస్పిటల్, జేసీఐ సూపర్ హైదరాబాద్ సహకారంతో ఉచిత వైద్య శిబిరంలో వడ్డేపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిబిరంలో కూకట్‌పల్లి అసెంబ్లీ మహిళా మోర్చా కన్వీనర్ కల్పన, రమేష్, శ్రీనివాస్‌గౌడ్, దిలీప్, శంకర్‌చౌదరి, శంకర్‌రెడ్డి, మహేష్, ఈశ్వర్, దుర్గారావు, ప్రశాంతరావు, సోనాసింగ్, సంతోష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న రాజేశ్వరరావు

బిజెపిలో చేరిన ఆదం విజయ్‌కుమార్

అడ్డగుట్ట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన మాజీ కార్పోరేటర్ అదం విజయ్‌కుమార్ శుక్రవారం వందలాది మంది కార్యకర్తలతో కలిసి బిజెపిలో చేరడం పట్ల గ్రేటర్ మరింత బలపడుతుందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంచి పట్టు ఉండి ప్రజల్లో మన్ననలను పొందిన అదం విజయ్‌కుమార్ బిజెపిలో చేరడంతో బిజెపికి మరింత బలం ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా తుకారాంగేట్ కొండా రెడ్డి నగర్, అడ్డగుట్ట సంగీత్ చౌరస్తా, సికింద్రాబాద్ స్టేషన్ నుంచి నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వరకు బారీ బైక్ ర్యాలీతో తరలివెళ్లి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీ మంత్రి డి.కె.అరుణ,మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికల సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా అడ్డగుట్ట, సీతాఫల్ మండి బౌద్ధ నగర్, మెట్టుగూడ డివిజన్లకు చెందిన వందలాది మంది బిజెపి కార్యకర్తలు, అభిమానులు ఆదం విజయ్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

బిజెపిలో చేరిన ఆదం విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు

బిజెపి బలం బలగం కెసిఆర్ కుటుంబానికి మరోసారి చూపిస్తాం

కూకట్‌పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ బలం బలగం ఎంటో కెసిఆర్ కుటుంబానికి మరోసారి చూపిస్తామని కూకట్‌పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు పేర్కొన్నారు. పదవ తరగతి హిందీ పరీక్ష పేపర్ లీక్ విషయంలో తెలంగాన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పాత్ర ఉందంటూ ఆయనపై అక్రమ అరెస్టు చేయడంపై కూకట్‌పల్లి బిజెపి శ్రేణులు తీ వ్రస్థాయిలో మండిపడ్డారు. బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని సుదీర్ఘ రాజకీయ పరిణామాల మధ్య బిజెపి లీగల్ సెల్ వాదనలతో ఏకీభవించిన కోర్టు బండి సంజయ్ కుమార్‌కి బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ బండి సంజయ్‌కి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడం ప్రజాస్వామ్య విజయమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ డైరెక్షన్‌లో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఎన్ని చిల్లర రాజకీయాలు చేసినా చివరకు ధర్మమే విజయం సాధించిందని అన్నారు. అలాగే నష్టపోయిన అభ్యర్థులకు లక్ష రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వాలని ఈ సందర్భంగా కాంతారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, శ్రీకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కాంతారావు

కళాశాలలో ముగిసిన సాంస్కృతికోత్సవం

పౌరాణిక నాటకం ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నిజాంపేట్,ఏప్రిల్7 ప్రభాతవార్త:వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిస్తున్న సాంస్కృతికోత్సవ వేడుకలు గురువారంతో ముగిశాయి. బుధవారం సాయంత్రం నిర్వహించిన మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి హీరో గో పిచంద్,హీరోయిన్ డింపుల్ హయాతి అతిథులుగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా శ్రీవాస్ దర్శకత్వంలో గోపిచంద్, డింపు ల్ హయాతి నటించిన 'రామబాణం' చిత్రంలోని పాటను విద్యార్థుల సమక్షంలో విడదుల చేసి ఆ పాటకి తగినట్లు నర్తించారు.అనంత రం చిత్ర బృందం విద్యార్థులు, అధ్యాపకులతో కొద్ది సేపు ముచ్చటి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ ముగింపు వేడుకల్లో కళాశాల ప్రధాన అధ్యాపకుడు డా.సి.డి.నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు కానుకలు పంపిణీ

డ్వాక్రా మహిళలతో కార్పొరేటర్ హేమలతారెడ్డి

జీడిమెట్ల,ఏప్రిల్7 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సుమారు 100మంది డ్వాక్రా సంఘం మహిళలకు కార్పొరేటర్ హేమలత రెడ్డి తన కార్యాలయంలో శుక్రవారం కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు ధన్యవాదాలు తెలిపారు. మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శివాజీ, మంగ, పద్మావతి, విజయ్, ప్రభాకర్, డ్వాక్రా గ్రూపు సభ్యులు అమృత, గాయత్రి, శ్రవంతి, మానస, నాగలక్ష్మీ, సంధ్యారాణి, మణి, రాణి, శ్రీదేవి, సంగమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

నిజాంపేట్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మమతా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నామని ఆసుపత్రి యాజమాన్యం పత్రికా ప్రకట నలో తెలిపింది. ఈ వైద్య శిభిరంలో ఉచిత కన్సల్టేషన్‌తో పాటు కొన్ని రకాల పరీక్షలకు 50శాతం డిస్కౌంట్ పొంద వచ్చునని, కావున నియోజకవర్గ ప్రజలు ఈ మెగా వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.

ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇచ్చింది యేసు క్రీస్తూ : మర్రి రాజశేఖర్ రెడ్డి

గన్‌రాక్ కాలనీ మౌంట్ కార్మెల్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యురాలు భాగ్యశ్రీ

కంటోన్మెంట్,ఏప్రిల్ 7 ప్రభాతవార్త: ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తూ యేసు క్రీస్తూ చేసిన త్యాగానికి గుడ్‌ఫ్రైడే ప్రతీకగా నిలిచిందని మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని 7వ వార్డు గన్‌రాక్ కాలనీలోని మౌంట్ కార్మెంట్ చర్చిలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు పి. భాగ్యశ్రీ, చర్చి అధ్యక్షులు,జూడ్ గన్‌రాక్ కాలనీ అధ్యక్షుడు రాజేందర్,ప్రతినిధులు మనోజ్, లారెన్స్, గణేష్, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్,ప్రవీణ్ యాదవ్, రాజుసింగ్, సురేశ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

తిరుమలగిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని 7వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నేత, తెలంగాణ ఉద్యమ కారుడు రంగ రవిందర్ గుప్త శుక్రవారం మెదక్ చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దయాకర్ రావ్, కిరణ్ యాదవ్, డాంనిక్, సదానంద్, వినోద్ పాల్గొన్నారు.

బిసి డిమాండ్లపై ప్రధాని మోడీ విధాన ప్రకటన చేయాలి

బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా జనగణనలో కులగణన,బిసిబిల్లు, బిసి మంత్రిత్వశాఖ పై విధాన ప్రకటన చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కాచిగూడలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశ జనాభాలో 56శాతం జనాభా కలిగిన బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు, పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టడానికి బిసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో గతపదిరోజులుగా వివిధ రాష్ట్రాలకు చెందిన బిసిలు వేలాదిమందితో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు ర్యాలీలు ప్రదర్శనలు ,ముట్టడి వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం అమలు జరిగి నాటి నుంచి బిసిలకు విద్యా,ఉద్యోగ ,ఆర్థిక రాజకీయ రంగాల్లో అన్యాయం జరుగుతుందని కనీసం ఇప్పుడైనా జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని ఢిల్లీలో కేంద్రమంత్రులు, పార్లమెంట్ సభ్యులు ప్రతిపక్ష నేతలను కలిసి బిసిలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన వాటాలని ఇవ్వాల్సిన అవశ్యకతను చెప్పడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో స్టేట్ కన్వీనర్ లాల్ కృష్ణ, నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, చౌటుపల్లి సురేస్, బిళ్ల పండరినాథ్, దిపికా, మంజులత, సాగర్,నిఖిల్ పాల్గొన్నారు.

సమావేశంలో ఆభివాదం చేస్తున్న గుజ్జకృష్ణ, ఆర్.కృష్ణయ్య, గుజ్జసత్యం

హనుమాన్ జయంతి పెద్దఎత్తున జరుపుకున్నారు

గజ్జల యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని స్థానిక ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఆంజనేయస్వామి ఆలయంలో రాష్ట్ర బిజెవైఎం కార్యదర్శి, హనుమాన్ ఆలయ కమిటీ మెంబర్ విజిత్‌వర్మ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి, విజయయాత్ర వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9600 ప్రాంతాలలో హనుమాన్ జన్మోత్సవాన్ని వైభవంగా నిర్వహించారని వెల్లడించారు. రామభక్త హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రతిచోట ఆంజనేయ స్వామి దేవాలయాలలో వేడుకలను జరుపుతున్నారని తెలిపారు. సాయంకాలం నిర్వహించినటువంటి హనుమాన్, విజయయాత్ర పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి, బూర నరయ్యగౌడ్, మణిభూషన్, రామరాజు, కమలాకర్, రఘు, హనుమాన్ ఆలయ కబిటీ సభ్యులు, ఆలయ పాలకమండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న యోగానంద్

బంధుత్వం కుటుంబ విలువలను తెలుసుకోవాలి

వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: బంధుత్వం, కుటుంబ విలువలను తెలుసుకో వాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. విధ్యార్థుల కోసం ఓ.యూలోని ఠాగూర్ ఆడిటోరియంలో బలగం సినిమాను శుక్రవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్‌తో పాటు ప్రొ. జి.మల్లేశంతో పాటు పలువురు విద్యార్థులు ఎంతో ఆసక్తిగా సినిమాను చూశారు. అనంతరం చిత్రం యూనిట్ సభ్యులకు వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

చిత్రం యూనిట్ సభ్యులకు జ్ఞాపికలను అందజేస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలు జరుపుకుంటున్నారు

చార్మినార్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారని సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అన్నారు. దారుషిఫాలోని శ్రీ నవదుర్గ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ ఫిసారసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి పండుగలను జరుపుకుంటున్నారని తెలిపారు.నిర్వాహకులు రాజేష్ యాదవ్,పి.మహేందర్, సుజిత్ ఠాకూర్‌తో పాటు భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులు, బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

మెట్రో స్టేషన్‌లో అత్యవసర వైద్యసేవలు

హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త: హైదరాబాద్ మెట్రో రైల్‌నెట్‌వర్క్‌లో అతిపెద్ద జంక్షన్ అయినటువంటి అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ప్రయాణికులకు అత్యవసర వైద్యసేవలు అందించడానికి ప్రత్యేక క్లినిక్‌ను ప్రారంభించారు. ఆస్టర్‌ప్రైమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈక్లినిక్‌లో ఫస్ట్ ఎయిడ్, టెలిమెడిసన్ సర్వీస్‌గా వ్యవహరించనున్న ఈ క్లినిక్‌లో అస్వస్థకు గురైన ప్రయాణికులకు అత్యవసర సేవలు అందించనున్నారు. ఈమేరకు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎల్‌అండ్‌టి వైస్ ప్రెసిడెంట్ చిష్లూంకర్, ఎజిఎం సంజయ్ పులిపాక తదితరలు హాజరై ప్రారంభిం చారు. ఈసందర్భంగా యూనిట్ హెడ్ డా.కళ్యాణ్ మురమండ్ల మాట్లాడుతూ ఈ ప్రత్యేక క్లినిక్‌లో అస్వస్థతకు గురైన రోగులకు చికిత్స అందజేయనున్నామని తెలిపారు. అనంతరం రోగి స్థితిగతులను బట్టి దగ్గర్లోని ఆస్పత్రికి తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈక్లినిక్ ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటలవరకు ప్రతిరోజు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

పార్టీ నాయకులు చేతన్ సూరి

చార్మినార్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సీనియర్ బిజెపి నాయకులు చేతన్ సూరి అన్నారు.చార్మినార్ నియోజకవర్గంలో జరిగిన బిజెపి 43వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చేతన్ సూరి బిజెపి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలోనే దేశం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి చెందిందని తెలిపారు.రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి తప్పకుండ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు చేతన్ సూరి

ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్7 ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గా మాతను శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్‌యాదవ్,దుండిగల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, మురళి, దామోదర్ తదితరులు ఉన్నారు.

యేసుక్రీస్తూ ప్రేమ త్యాగానికి ప్రతిరూపం : జంపనప్రతాప్

కంటోన్మెంట్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: ప్రేమ త్యాగానికి ప్రతిరూపం యేసుక్రీస్తూ అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని శుక్రవారం కంటోన్మెంట్ 1వ వార్డు శివాలయం వీధిలో ఉన్న పేయిత్ ఓం చర్చిలో నిర్వహించిన గుడ్‌ఫ్రైడే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరిని ప్రేమతో ప్రేమించాలని యేసు క్రీస్తూ చూపిన మార్గమన్నారు. చర్చి ఫాస్టర్ జీవరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార యక్రమం చర్చి సభ్యులు విజయ్‌కుమార్, కిరణ్, శేఖర్, ఎసాల్‌మన్, కిషోర్, మొజెస్, గణేష్, పెరుక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఎత్తున స్వాగతం

చార్మినార్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఘాన్సీ బజార్‌లో గురువారం రాత్రి నిర్వహించిన హనుమాన్ శోభా యాత్ర అత్యంత వైభవంగా జరిగింగింది. చంపా దర్వాజ హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమైన శోభా యాత్ర పలు ప్రాంతాలు మీదుగా కొనసాగిన అనంతరం తిరిగి మందిరానికి చేరకుంది.

ఆసుపత్రి సేవలు అందించడం అభినందనీయం

సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

నిజాంపేట్, ఏప్రిల్7 ప్రభాతవార్త: ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ఎస్ఎల్‌జి ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి శుక్రవారం సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోవిడ్ వ్యాపిస్తున్న సమయంలో ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించిన ఆసుపత్రి సీఎండీ దండు శివరామరాజుని ప్రశంసించారు. ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలు, 250పడక గదులు,సకల సదుపాయాలతో రోగులకు చికిత్స అందిస్తున్న ఆసుపత్రి వైద్యులు, యాజమాన్యం, నర్సులు,సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ డీవీఎస్ సోమరాజు మాట్లాడుతూ 60ఏళ్లు దాటిన వయోవృద్ధులకు ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రి యాజమాన్యం నిర్ణయిం తీసుకున్నట్లు తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఈసీజీ, 2డీ ఎకో, ఎక్స్‌రే, ఆర్‌బీఎస్, ఎముకల సాంద్రతను నిర్ధారించే డెక్సాస్కాన్ వంటి పరీ క్షలు పూర్తి ఉచితంగా నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు ఫిజీషియన్, కార్డియాల జిస్టుల కన్సల్టేషన్ కూడా ఉచితంగా ఉంటుందని, అదనంగా ఏవైనా పరీక్షలు నిర్వహించాలని వైద్యులు సూచిస్తే పరీక్షలన్నింటిపైనా 50శాతం రాయితీ అందిస్తామని తెలిపారు.

భూకబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

దళిత మహిళా మండలి గౌరవ సలహాదారు టి.రమణయ్య

హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త: భూకబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత మహిళా మండలి గౌరవ సలహాదారు టి.రమణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఏసీగార్డ్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శంశిగూడలో ఎస్సీ,ఎస్టీ బిసిలకు 256మందికి ప్రభుత్వ భూమిలో ఇళ్లస్థలాల పట్టాలు ఇచ్చిందని అయితే ఈభూమిని ఈటెల రాజేందర్ బంధువులు కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాలకుపాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వం పేదలకు ఇళ్లపట్టాలు మంజూరు చేసిన స్థలంలోనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలిడి డిమాండ్ చేశారు. దళితుల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్, సాంఘీక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎనలేని కృష

ప్రణాళికాబద్ధంగా సమస్యలు పరిష్కారం: కార్పొరేటర్ జితేందర్‌నాథ్

వినతి పత్రం అందుకుంటున్న కార్పొరేటర్

అల్వాల్, ఏప్రిల్ 7 ప్రభాత వార్త: ప్రజా సమస్యలను ప్రణాళి కాబద్ధంగా పరిష్కరిస్తున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ తెలిపారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని మధురానగర్‌కి చెందిన ప్రతినిధులు కార్పొరేటర్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించారు. కాలనీలో రోడ్లు పాడైన నేపథ్యంలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. సమస్యలు అన్నింటికి పరిష్కారం చూపుతామని ఈ సందర్భంగా జితేందర్‌నాథ్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండల్‌రెడ్డి సుధాకర్ శ్యామ్ పురుషోత్తం రెడ్డి మదు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా జిల్లపల్లి అంజి

హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ 11న నిర్వహించే మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా జిల్లపల్లి అంజిని నియమించారు.ఈమేరకు గురువార సంబంధిత అధికారులు ఉత్సవాల కమటీని ప్రకటించారు.కాగా జిల్లపల్లి అంజి ప్రస్తుతం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈసందర్భంగా అంజి మాట్లాడుతూ తనను చైర్మన్‌గా నియమించిన బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

మతపరమైన రాజకీయాలుచేయడం మాని అభివృద్ధిలో పోటీ పడాలి

బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

గాంధీనగర్ డివిజన్ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని, చిత్రంలో ఎమ్మెల్యే మురాగోపాల్

చిక్కడపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: మతపరమైన రాజకీయాలు చేయడం మానేసి అభివృద్ధిపై పోటీ పడాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటొగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభ ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్‌లో ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం భూభాగంలో కానట్లుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు సాక్షాత్తు ప్రధానీ మోదీ అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. దేశంలో బిజెపిని ఢీకొనే శక్తి ఒక్క బిఆర్ఎస్ పార్టీకి కేవలం సిఎం కెసిఆర్‌కే ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి గురించి చర్చించుకుంటుంటే బిజెపి మాత్రం మతపరమైన రాజకీయాలు చేస్తోందని, మాయమాటలు చెబుతూ ప్రజల్ని మోసం చేస్తున్న బిజెపి పార్టీని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ తినడానికి తిండి లేకుండా చేసిన ఘనత బిజెపిపార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. దేశం మొత్తం ప్రస్తుతం తెలంగాణవైపు చూస్తున్నా రని, ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి బిజెపి నేతలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త, నగర పార్టీ మాజీ అధ్యక్షుడు కట్టెల శ్రీనివాస్‌యాదవ్, యువనేత ముఠాజైసింహా, గాలి వెంకటేశ్, ఎం.దేవయ్య, గడ్డమీది శ్రీనివాస్, వనజ, శివకుమారి, స్వరూప, మంజు, అర్చన, భాగ్య, సుధా, సత్య, ప్రవీణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

శాసన సభకు పోటీ చేసేందుకు అభ్యర్థులు ఆసక్తి

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

అభ్యర్థుల బయోడేటాలను పరిశీలిస్తున్న పి.సాయిబాబా

ధర్నాచౌక్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త: శాసన సభకు పోటీ చేసేందుకు టీడీపీ నుండి చాలా మంది అభ్యర్థులు ఆసక్తిగా ఉన్నారని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షు లు పి.సాయిబాబా తెలిపారు. శుక్రవా రం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయం శాసన సభకు పోటీ చేస్తున్న అభ్యర్థుల కోలాహలం మధ్య సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నుండి నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకున్న అభ్యర్థుల బయోడేటాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుఉల కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌గారి ఆదేశాల ప్రకారం అభ్యర్థుల బయోడేటాలను పరిశీలించి, రాష్ట్ర కార్యాలయానికి పంపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, పెద్దోజు రవీంద్రాచారి, జోగింధర్‌సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

9న నగరంలో జాతీయ హోమియోపతి సదస్సు

గ్లోబల్ హోమియోపతి ఫౌండేషన్

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రవీణ్‌కుమార్, జయేష్ విసాంగ్వి, సతీష్ తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త: హోమియోపతి వైద్యవిధానంపై అవగాహన కల్పించే నిమిత్తం ఈనెల 9న హబ్సిగూడలోని ఐఐసిటి ఆడిటోరియంలో జాతీయ హోమియోపతి సదస్సును నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ హోమియోపతి ఫౌండేషన్ చైర్మన్ జయేష్ వి సాంగ్వి తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఇందకు సంబంధించిన బ్రోచర్‌ను డాక్టర్లు ఎస్.ప్రవీణ్‌కుమార్, సతీష్, శ్రీవాల్స్ మీనన్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరవుతారని తెలిపారు.

వార్త CLASSIFIEDS

TOP BANK LOAN JOBS

★ Top Bank Hiring Inter & above Candidates for DST Sales, at Uppal, Dilsukh ngr, L.B.Ngr, B.N. Reddy Ngr. Good Salary & Incentives upto 1 lac. Contact: **8686768089.**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: SECUNDERABAD
O S NO. 169 OF 2019

Between:-
Union Bank of India, Station Road Branch, Secunderabad.
...PLAINTIFF
AND
Mr. P. Bharath Kumar, S/o Mr. P. Venkatesam, R/o H.No. 6-3-712/122-1, G P Colony, Punjagutta, Hyderabad-500 038.
...DEFENDANT

Please take notice that the Plaintiff has filed the above suit against you for recovery of amount Rs. 3,06,680/-, and the same is coming for your appearance on 20.04.2023 You are hereby directed to appear before the Court either in person or through Advocate on 20.04.2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.

//BY ORDER OF COURT//
K V L NARASIMHA RAO
Advocate
H.NO.1-6-169, G-2, Sri Seshkamal Arcade Phanigiri Colony, Chaitanyapuri, Dilsukh Nagar, Hyderabad.
Cell: 9703190595

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
E.P.NO. 41 OF 2008
in
O.S.NO. 150 OF 2000

Between :
State Bank of India (formerly S.B.B.J. Rep. by its Branch Manager Bellavista, Hyderabad, Telangana.
...Decree Holder/Plaintiff
AND
M/s Vijaya Enterprises & Others
...Judgment Debtors/Defendants

